# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 383 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.31.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న మంత్రి సీతక్క!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

అధికారంలో లేనప్పుడే కాదు అధికారంలో ఉన్న కూడా తన శైలి మారదని మరోసారి నిరూపించుకు న్నారు మంత్రి సీతక్క, ఓ వాహన దారుని పట్ల మానవత్వం మరోసారి చాటుకున్నారు. మంత్రి సీతక్క. తన మానవత్వాన్ని మరోసారి చాటుతూ, అత్యవసర పరిస్థితిలో ఉన్న ఒక వ్యక్తికి వెంటనే సహాయం చేశారు. పంజాగుట్ట ఫ్లైఓవర్ ఒక వాహనదారుడు ప్రయాణి స్తున్న సమయంలో అకస్మాత్తుగా మూర్ఛకు గురై కిందపడిపోయాడు. అదే సమయంలో తన కాన్వాయ్ లో అటుగా వెళ్తున్న మంత్రి సీతక్క, ఆ దృశ్యాన్ని గమనించారు. వెంటనే స్పందించిన ఆమె, తన వాహనాన్ని ఆపాలని చెప్పి వాహనం దిగి, ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నారు. ఆ వ్యక్తి స్పృహలోకి రాకుం డా ఉండడంతో, ఆయన చేతిలో తాళం చెవులు ఉంచి, తాను అక్కడే నిలిచి స్పృహలోకి వచ్చే వరకూ చూస్తూ ఉంన్నారు. వెంటనే అతనికి వైద్య సహాయం అందించేందుకు సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సాధారణంగా అధికారులు ఆదేశాలు ఇస్తే సరిపోతుం ది, కానీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ, సీతక్క స్వయంగా బాధితుడికి సహాయం చేయడాన్ని చూసిన వారంతా ఆమెపై ప్రశంసలు కురిపించారు.

## సుప్రీంకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల నియామకం

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులను నియమించినట్లు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గురువారం ఎక్స్‌లో ప్రకటించారు. కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. అంజరియా, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజరు బిష్ణోరు, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్‌లను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కొలీజియం సోమవారం సిఫారసు చేసింది.

భారత రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను వినియోగించుకుని, భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)తో సంప్రదించిన తర్వాత .. వారిని సుప్రీంకోర్టు జడ్జిలుగా రాష్ట్రపతి ద్రౌపదిముర్తు నియమించారని పేర్కొన్నారు. మాజీ సిజెఐ సంజీవ్ ఖన్నా, జడ్జీలు అభరు ఎస్.ఓకా, హృషికేశ్ రాయల్ పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టులో ఖాళీగా ఉన్న మూడు స్థానాలకు వారి పేర్లను కొలిజియం సిఫారసు చేసింది.

## ఇవాళ ఢిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్ లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు.

ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్

మే 30ఇవాళ సాయంత్రం 4.30 గంటలకు సీఐఐ వార్షిక సమ్మేళనంలో పాల్గొననున్న సీఎం బిల్డింగ్ ట్రస్ట్ ఇండియా ఫస్ట్ ఇతివృత్తంతో ఢిల్లీలో సీఐఐ సమావేశం. పాల్గొననున్న పదిమంది కేంద్ర మంత్రులు, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరి. ముఖ్యమంత్రుల నుంచి చంద్రబాబుని మాత్రమే ఆహ్వానించిన సీఐఐ. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించనున్న సీఎం.



## వచ్చే నెల 1వ తేదీన రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ.. సమయం ఇదే

### 65 సంవత్సరాల దాటిన వారికి ఇంటి వద్దకే రేషన్

ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్

మే 30 ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీని వచ్చే నెల(జూన్) 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా చేయనుంది. ఈ రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. గతంలో ఎండీయూ వాహనం ఎప్పుడు వస్తుందో వెళుతుందో తెలియని దుస్థితి ఉందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ కార్డుదారులు వాహనం కోసం రోడ్ల మీద తిరగాల్సిన పరిస్థితి ఉ ందని ఇపుడు కార్డుదారులకు ఆ కష్టాలు ఉండవని చెప్పారు. నెలలో ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు. 65 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులు,



వికలాంగులు, భార్యభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబితాలు రేషన్ షాపుల వారిగా సిద్ధం చేశామని వారికి 1 నుంచి 5వ తేదీలోగా డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని చెప్పారు. ఇల్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలో రేషన్ పొందవచ్చని తెలిపారు. రేషన్ దుకాణాల్లో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్త యాప్ రూపొందించినట్లు వెల్లడించారు. ఈ యాప్ లో డీలర్ వివరాలు ఫోటోలతో సహా వస్తాయన్నారు. సరుకు ఎంత వచ్చింది. కార్డుదారులకు ఎంత పంపిణీ చేశారనే వివరాలు, రేషన్ దుకాణం వద్ద జనం ఎక్కువ మంది ఉన్నా వెంటనే ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు.

## రానున్న 48 గంటల్లో మోస్తరు వర్షాలు ..!

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ కోస్తా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్ర వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం . తీవ్ర వాయుగుండం తీరం దాటిన తర్వాత పశ్చిమ బెంగాల్ – దక్షిణ ఛత్తీస్‌గఢ్ మధ్య ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ సమయంలో గంటకు 40 శాతం నుండి 50 శాతం కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీరం వెంబడి ఈదురుగాలులు కొనసాగనున్నట్లు హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలో గాలుల వేగం పెరగవచ్చని, కాబట్టి వేటకు వెళ్లే మత్స్యకారులు రెండు రోజుల పాటు సముద్రంలోకి వెళ్లకూడదని అధికార వర్గాలు హెచ్చరించాయి. ఇప్పటికే రాష్ట్రం మొత్తం మీద నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో వర్షాలు మరింత విస్తృతంగా పడే అవకాశం ఉందని అంచనా. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.


ARAVINDA AYURVEDA HAIR OIL IS BEST SOLUTION

HAIR PROBLEMS

BEFORE

AFTER

ARAVINDA AYURVEDA HAIR OIL

- DANDRUFF - HAIR FALL - ITCHY SCALP
- MIGRAINE FREE - THINNING HAIR - SPLIT ENDS

REDUCTION HAIR FALL AND DANDRUFF WITHIN 10 TO 20 DAYS OF USE.

TELANGANA & ANDHRA PRADESH

CONTACT : 8886084055


## చెప్పడం తప్ప చేసేది ఏం లేదు యాసంగి రైతు భరోసా గోవింద

మార్చి 31 లోపు అందరికీ రైతు భరోసా జమ చేస్తాం అన్నారు ఎమైంది

### 17 నిమిషాల్లో మాట మార్పు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

మళ్ళి "మే" 23 తర్వాత 4 ఎకరాల పైన ఉన్న ప్రతి ఒక్కరికీ వేస్తాం ? మే నెల కూడా అయిపోయింది వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమో నాట్లు వేసే వేయకముందే రైతు భరోసా త్వరగా వేస్తాం అని చెప్పడం, రైతులను మభ్యపెట్టడమే నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది. అందాల పోటీల కోసం రూ. 200 కోట్లు ఖర్చు చేయడానికి డబ్బులు ఉన్నాయి కాని, రైతుల కోసం పెట్టుబడి సాయానికి, బోనస్ ఇవ్వడానికి మాత్రం ఉండవు మాట్లాడితే అప్పు... అప్పు అని ఒక ఫ్యాషన్ అయిపోయింది సెగ్యం వినోద్ బి ఆర్ ఎస్ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, సిర్పూర్ నియోజకవర్గం


కాకతీయుల పరాక్రమానికి గుర్తు మన శివాంజనేయ, వీరభద్ర, చెన్నకేశవ స్వామి ఆలయము.

★ కాకతీయుల భక్తికి తార్కాణంగా మన స్వయంభులింగ ఆలయం.
★ హిందూ ధర్మాన్ని పరిరక్షించిన కాకతీయుల శ్రద్ధకు నిదర్శణం మన చెన్నకేశవ స్వామి ఆలయం.
★ శతాబ్దాల చరిత్ర కలిగిన ఆంజనేయ స్వామి త్రిశక్తి పీఠం అమ్మవారి ఆలయం.
★ ఈ ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో ఇప్పుడు గ్రామస్థుల ఐక్యత, ఆర్థిక సహకారముతో పునర్నిర్మితమైనది.
★ కాకతీయుల శిల్పకళా అభిరుచికి ఏ మాత్రం తీసిపోకుండ నిర్మించిన మన శివాంజనేయ, చెన్నకేశవ, వీరభద్ర, సీతారామ స్వామి ఆలయాలు పూర్వ వైభవం ఉండేలా ప్రతిష్ఠాచార్యులు, వేదపండితుల అధ్వర్యములో నేడు పునః ప్రతిష్ఠ జరుగనున్నది.

గ్రామస్థులంతా కుటుంబ, బంధుమిత్ర సపరివార సమేతముగా ప్రతిష్ఠా కార్యక్రమములో పాల్గొని శివ, రామాంజనేయ, వీరభద్ర, చెన్నకేశవ స్వామి అనుగ్రహాన్ని పొందాలని కోరుతున్నాము.

శివరామ క్షేత్రానికి రండి...
వీక్షించండి, తరించండి,
దేవుని కృపకు పాత్రులుకండి.

ఇట్లు
ఆలయ కమిటీ సభ్యులు
సెల్ : 8008200850

ప్రొ॥ కంచ చంద్రమౌళి - 9849497131 కంచ మారుతికుమార్ - 9640482131

మారుతి జ్యూలర్స్

వెండి, బంగారు నగల వ్యాపారం

లక్ష్మీనారాయణ కాంప్లెక్స్, మేయిన్‌రోడ్, వరంగల్.

మావద్ద : వెండి, బంగారు నగల ఆర్డరుపై 91.6 కె.డి.యం.తో గ్యారంటీగా తయారుచేసి ఇవ్వబడును.

Ashwini Printers, Wgl. 9849352428.

శ్రీరస్తు ! శుభమస్తు !! అవిఘ్నమస్తు !!!

శివరామ క్షేత్రం


ఆంజనేయ, భద్రకాళిసమేత వీరభద్రస్వామి, చెన్నకేశవ, గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ దేవాలయం

గ్రా॥ బొడ్డుచింతలపల్లి, మం॥ గీసుగొండ, జి॥ వరంగల్.

శ్లో॥ వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే । జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ॥

ఈశ్వర, సీతారామ, చెన్నకేశవస్వామి, ఆంజనేయ, వీరభద్రస్వామి వారి ఆలయ పున : ప్రతిష్ఠ

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానము



స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠ మాస శు॥ త్రయోదశి
అనగా తేది : 06-06-2025 నుండి 08-06-2025 వరకు
త్రయాహ్నిక దీక్షతో ఆగమశాస్త్ర ప్రకారము శ్రీ పార్వతిసమేత
రామలింగేశ్వరస్వామి, శ్రీసీతసమేత రామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి,
గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, భద్రకాళిసమేత శ్రీ వీరభద్రస్వామి,
చెన్నకేశవస్వామి,నవగ్రహాలు, శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవములు జరుగును.

కావున యావన్మంది భక్తులు విచ్చేసి పై కార్యక్రమములలో పాల్గొని శ్రీస్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్థన.

తేది : 08-06-2025 ఆదివారం ఉ॥ 7-42 ని॥లకు
స్వాతి నక్షత్రయుక్త మిధునలగ్నమందు

ప్రతిష్ఠా మహోత్సవము
అత్యంత వైభవముగా జరుపబడును.

# సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే




నివాస్ న్యూస్ ప్రతినిధి.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల అధికారులతో వ్యవసాయ కార్యాచరణ,వడ్ల కొనుగోలు, అంటు వ్యాధులు, భూ భారతి రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు మరియు రాజీవ్ యువ వికాసం పథకాల అమలు పై నిర్వహించిన సమీక్షా సమావేశంలోజిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు, ఆరోగ్య శాఖ మాత్యులు సి దామోదర రాజనర్సింహ ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు తో పాటు సమీక్షా సమావేశం లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి విజేంద్ర బోయి ,నారాయణ పేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ ,జడ్చర్ల శాసన సభ్యులు జానం పల్లి అనిరుద్ రెడ్డి మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి ,దేవరకద్ర శాసన సభ్యులు జి .మధుసూదన్ రెడ్డి నారాయణపేట శాసన సభ్యురాలు శ్రీమతి చిట్టెం పర్ణిక రెడ్డి , పరిగి శాసన సభ్యులు రామోహన్ రెడ్డి మరియు సంబంధిత అదికారులు

# ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇన్నోవా వాహనాన్ని ఢీకొన్న ఐ20 కార్ తృటిలో తప్పిన ప్రమాదం



నీవాస్ న్యూస్ ప్రతినిధి. మహబూబ్ నగర్ జిల్లా, మక్తల్

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కు ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వైపుతో వెళ్తున్న TG 38 6669 నెంబర్ గల ఇన్నోవా కారును పక్కన నుండి వస్తున్న ఐ 20 కారు వేగంగా ఢీకొట్టింది. షాద్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో ఎమ్మెల్యే కారుకు స్వల్పంగా ధ్వంసం కాగా ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదనీ ప్రత్యక్ష సాక్షులు తెలిపారు..

# నేడు మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటన



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత శుక్రవారం మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. శ్రీరాంపూర్ బస్టాండ్ లోని సింగరేణి కార్మికుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు.. అనంతరం తీగల్ పహాడ్ లోని జాగృతి కార్యకర్తలు కందుల ప్రశాంత్, నస్పూర్ తోళ్లవాగు సమీపంలోని శశి ఇళ్లకు వెళ్ళనున్నారు. గౌతమి నగర్ లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జర్నలిస్టు మునీర్ కుటుంబాన్ని పరామర్శిస్తారు. అదేవిధంగా లక్సెట్ పెట్, పట్టణములో జాగృతి సోషల్ మీడియా కార్యకర్త నిశా, ఇంటికి వెళ్ళు ఉన్నారు. ఈ పర్యటన కోసం ఎమ్మెల్సీ కవిత అనుచరులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఢిల్లీలో కలిశారు.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదగా పద్మశ్రీ అవార్డును అందుకున్న మందకృష్ణ శుక్రవారం సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణను సీఎం అభినందించారు. వర్గీకరణ ఉద్యమ ప్రస్థానాన్ని గురించి ఇరువురు నేతలు గుర్తు చేసుకున్నారు...

# మంత్రి శ్రీధర్ బాబును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నేత బిజ్వార్ మహేష్ గౌడ్



నీవాస్ న్యూస్ ప్రతినిధి నారాయణ పేట జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ శుక్రవారం హైదరాబాద్?బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి 56 వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వీటు తినిపించారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా బిజ్వార్?మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మ కుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కల్లగీతకార్పోరేషన్ ద్వారానే నీరా కేఫ్ ను నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న గీతన్నల నష్టపరిహారాన్ని చెల్లించాలని, నందనం నీరా పరిశ్రమను వెంటనే ప్రారంభించాలని, గీతన్నలకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు గీత వృత్తిలో చెట్ల పై నుండి కింద పడి గాయపడిన వారికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. గీతకార్మికులకు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా హెల్త్?కార్డులు ఇవ్వాలని, హైదరాబాద్?లోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్?బాబుకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కల్లుగీత సంఘం క్యాలెండర్?ఆవిష్కరణ సమయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇచ్చిన హామీలను మంత్రి శ్రీధర్?బాబు కు గుర్తు చేశారు. గౌడులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్?మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కల్లుగీత వృత్తి రక్షణకు తగిన చర్యలు చేపడుతామని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని, బార్?అండ్?రెస్టారెంట్లు, వైన్స్?లలో 25 శాతం గౌడ్స్ కు రిజర్వేషన్లు అమలు చేస్తామని , ప్రత్యేకంగా బీసీల సంక్షేమానికి బడ్జెట్?లో రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామని , బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారని, పొన్నం ప్రభాకర్ చెప్పిన ఈ హామీలను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని కోరుతున్నానని మహేశ్ గౌడ్?మంత్రి శ్రీధర్?బాబుకు విన్నవించారు. కాగా హైదరాబాద్?హిమాయత్?నగర్?లోని తిరుమల తిరుపతి దేవ స్థానం బ్రహ్మోత్సవాలు జూన్ 3 నుంచి 9 రోజుల పాటు ఘనంగా జరిగనున్న నేపథ్యంలో ముందుగా ఏపిలోని తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని వచ్చేందుకు మంత్రి శ్రీధర్‌బాబు తిరుపతికి బయలుదేరి వెళ్లారని బిజ్వార్ మహేశ్‌గౌడ్ తెలిపారు.

# కరస్గుత్తి వైన్స్ సిండికేట్ దందా..

## పాత స్టాకు కొత్త రేటు..
## రోడ్డుపైనే తాగి పడుతున్న యువకులు..
## వైన్ షాప్ లో పనిచేస్తున్న బాల కార్మికులు

నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కరస్ గుత్తి బార్డర్ కర్ణాటక సరిహద్దు కావడంతో, వైన్స్ షాప్ సిండికేట్ గా మారి. వైన్స్ షాప్ యాజమాన్యం, మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి ప్రతిరోజు వైన్స్ షాప్ నుంచి ఇష్టానుసారంగా మద్యం అమ్ముతున్నారు. క్వార్టర్ కు10నుంచి, ఆఫ 20, ఫుల్40 వరకు వైన్స్ యజమానులు బెల్టు షాపులు దగ్గర వసూలు చేస్తున్నారు. ఇక బెల్ట్ షాప్ యజమానులు, క్వార్టర్ కు 30 నుంచి 40 రూపాయలు, ఆఫ్ కు వచ్చేసి 60 నుంచి 80 రూపాయలు, ఫుల్ బాటిల్ కు వచ్చేసి 120 నుంచి 180 రూపాయలు వరకు సామాన్య ప్రజల దగ్గర ముక్కుపిండి మరి బెల్టు షాపు యజమానులు వసూలు చేస్తున్నారు. ఇంత తతంగం నడిచిన ఎక్స్చేంజ్ అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు. స్థానిక , ఎక్సేంజ్ పోలీసులు నెల నెల మామూలు వసూలు చేస్తున్నారు. లేదంటే కేసులు నమోదు చేస్తామని బెల్టు షాపుల దుకాణాల యజమానులకు బెదిరిస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద, మండలం, కరస్ గుత్తి వైన్స్ షాపు నుండి, నేరుగా బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తారు. కరస్ గుత్తి వైన్స్ షాప్, నారాయణఖేడ్ పరిధిలోనికి వస్తుంది. ఈ వైన్ షాప్లో బెల్టు షాపు




దందా జోరుగా సాగు తుంది. వైన్స్ దుకాణంలో కొత్త స్టాకు మాత్రమే కొత్త రేట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ పాత బీర్లు తో పాటు మద్యాన్ని కొత్త ధర అమ్ముతున్నారు. ఇదేట్లా నీ వైన్ షాప్ అధికారులకు అడుగుతే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని బెదిరిస్తున్నారు. పాత స్టాకు కొత్త ధర ఎందుకు తీసుకుంటున్నవంటే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని వైన్ షాపు యజమానులు ఇష్టానుసారంగా బెదిరిస్తున్నారు. ఎక్సేంజ్ అధికారులకు ఇంత తెలిసినప్పుడు కూడా పట్టించుకోవడం లేదన్నారు. కొనసాగుతుంది. వైన్ షాపుల్లో బాల కార్మికులు పనిచేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. నారాయణఖేడ్ పట్టణం తో పాటు మండలాలలో

ఎక్కడబడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత గ్రామాలలో కోడి కూయక ముందే బెల్ట్ షాపులు తెరూసుకుంటున్నాయి. ఒకప్పుడు చాయి తాగే వ్యక్తులు దానికి బదులు మద్యం తాగుతున్నారు. మద్యం తాగి అనారోగ్యాలకు గురై యవ్వనం వయసులోని చిన్నబిన్నమవుతున్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులకు పట్టించుకున్న దాఖలు లేవు. మామూళ్ల మత్తులోనే ఎక్స్చేంజ్ అధికారులు ఉండడంతో మాకేమి భయం అంటూ బెల్టు షాప్ యజమానులు దర్జగ బెల్ట్ షాపులు నడుపుతున్నారు.

బెల్ట్ షాపు యజమానులతో కుమ్మక్కై దందాజోరుగాకొనసాగిస్తున్నారు. గ్రామాలో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే నాధుడే లేకపోయే, ప్రతిరోజు రోడ్డుపైన తాగి పడుతున్నారు. అయినా తాగిన మత్తులో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని, ప్రజలు కోరుతున్నారు.

# మానాన్నకు నేను లేఖ రాస్తే తప్పేంటి? నీకు నొప్పి ఏంటిరా బై! ఎమ్మెల్సీ కవిత సెన్సేషనల్ కామెంట్స్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి 100% ప్లాన్ = నేను ఆ ప్రయత్నాలను వ్యతిరేకించాను అయితే నన్ను రేవంత్ రెడ్డి కోవర్టు అంటారా? పెయిడ్ పోస్టులతో బద్నాం చేస్తే ఊరుకోను బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ లకే పరిమితం అయింది ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్ లో మెసేజ్ లు పెడ్తే చాలా? నేను నల్లికుట్ల రాజకీయాలు చేయను బీజేపీ వాళ్లు హాస్పిటల్ పెడితే వెళ్ళిందెవరు? కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ నా పార్టీ బీఆర్ఎస్ నా నాయకుడు కేసీఆర్ కేసీఆర్ తప్ప.. ఇతరుల నాయకత్వంలో నేను పనిచేయను నన్ను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదు

కేటీఆర్, హరీశ్ లక్ష్యంగా కవిత విమర్శలు

హైదరాబాద్: బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసేందుకు వందశాతం ప్లాన్ జరిగిందని, తాను ఆ ప్రయత్నాలను వ్యతిరేకించానని ఎమ్మెల్సీ కవిత కుండ బద్దలు కొట్టారు. అందుకే తనను రేవంత్ రెడ్డి కోవర్టు అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారంటూ పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి విమర్శలు చేశారు. పెయిడ్ పోస్టులతో బద్నాం చేస్తే ఊరుకోనని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లకే పరిమితమైందని అన్నారు. ఉద్యమాలు చేయకుండా ట్విట్టర్ లో మెసేజ్ లు పెడితే చాలా అని ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డ మీద పెయిడ్ పోస్టులు పెట్టిస్తే మర్యాద అవుతుందా..? అని ప్రశ్నించారు. మా నాన్నకు నేను లేఖ రాస్తే నీకు నొప్పి ఏంటిరా బై..? అంటూ ప్రశ్నించారు. తాను బీజేపీలో విలీనాన్ని వ్యతిరేకించినందునే రేవంత్ రెడ్డి కోవర్టులని తనపై పడి ఏడుస్తున్నారని అన్నారు. తమ నాయకుడు కేసీఆర్ అని, ఆయన నాయకత్వంలో తప్ప ఇతరుల లీడర్ షిప్ లో పనిచేయబోనని అన్నారు. తనను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదని అన్నారు. బీజేపీ వాళ్లు హాస్పిటల్ పెడితే వెళ్లిందెవరని పరోక్షంగా హరీశ్ రావును ఉద్దేశించి కవిత ప్రశ్నించారు..? తాను నల్లికుట్ల రాజకీయాలు చేయనని కూడా అన్నారు. పార్టీలో కొందరు తనకు వ్యతిరేకంగా డ్రైవ్ చేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో కోవర్టులున్నారని తనమీద పడి ఏడ్వడం కరెక్ట్ కాదన్నారు.

రాజీనామాకు సిద్ధమయ్యా

తాను లిక్కర్ కేసులో అరెస్టయినప్పుడు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేద్దామని అనుకున్నానని కవిత చెప్పారు. రాజకీయ కక్షతోనే కేసు పెట్టారని, వద్దని కేసీఆర్ చెప్పారని అందుకే రిజైన్ చేయలేదని కవిత చెప్పారు. తనకు కేసీఆర్ సపోర్ట్ ఉన్నందునే పదవిలో కొనసాగుతున్నానని అన్నారు.

కడుపులో బిడ్డతో ఉద్యమంలో పాల్గొన్నా

తెలంగాణ ఉద్యమ సమయంలో తాను గర్భిణిని అని, కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో పాల్గొన్నానని అన్నారు. తనను విమర్శించే నాయకులు చేసిన ఉద్యమాలేంటో చెప్పాలని పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి అన్నారు. తాను అసలే మంచిదాన్ని కాదని, పెయిడ్ పోస్టులతో ఊరుకోబోనని చెప్పారు.

ట్విట్టర్ లో పోస్టు పెడితే చాలా?బి

బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ కే పరమితమైందని కేటీఆర్ ను ఉద్దేశించి కవిత అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే ట్విట్టర్ లో పోస్ట్ చేస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు. తన పై విమర్శలు చేసే వాళ్ళు తెలంగాణ తల్లి విగ్రహం మార్చితే ఏం చేశారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు జరగాలని కానీ అలా జరగలేదని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే అదానీ గురించి మాట్లాడటం ఏమిటన్నారు. రాష్ట్రానికి తెలంగాణ తల్లి ముఖ్యమా..? అదానీనా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసు వస్తే పార్టీగా ఏమీ చేయలేదని అన్నారు. పార్టీ లో చర్చ కూడా జరగలేదని, ఎలాంటి ఆందోళన




కార్యక్రమాలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీలోంచి పంపే దమ్మొరికీ లేదు

'మా నాయకుడు కేసీఆర్.. మా పార్టీ బీఆర్ఎస్..' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తనను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదని అన్నారు. ఏమా డాడికి మాత్రమే లేఖ రాసిన .. పార్టీ అధ్యక్షుడు కి కాదు.. ఆ లేఖ ఎవరు బయట పెట్టారో తేలాలని అన్నారు. తాను తన తండ్రికి వంద లేఖలు రాశానని.. ఆయన సాధారణంగా వాటిని చదివి చించేస్తారని.. ఈ సారి తన ఖర్మకు ఆయన చించేయలేదని అన్నారు. కేసీఆర్ ను కాపాడుకోవాలని అన్నారు.

నేను క్లారిటీలోనే ఉన్నా

తాను కన్ఫ్యూజన్ లో లేనని, క్లారిటీతోనే ఉన్నానని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కాంగ్రెస్ మునిగే నావ అని, ఆ పార్టీలో చేరబోనని చెప్పారు. రాహుల్ గాంధీ కరెక్టుగా ఉంటే దేశానికి బీజేపీ దరిద్రం పట్టకపోయేదని అన్నారు. తనకు కొత్త పార్టీ అవసరం లేదని, ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలని అన్నారు. తాను అమెరికా కి వెళ్లే 20 రోజుల ముందు నుంచి వరుసగా తనపై కుట్రలు మొదలయ్యాయని అన్నారు. ఈ విషయాన్ని అప్పుడే చెప్పానని అన్నారు. అమెరికాకి పొయ్యి వచ్చేలోపు ఆ కుట్రలు చేసేశారని చెప్పారు. పార్టీలో కోవర్టులు ఎవరు.. ఎందుకు వాళ్ళను కట్టడి చేయడం లేదని ప్రశ్నించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ కి ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్థాపించిన సాంస్కృతిక విభాగమే జాగృతి అని అన్నారు. అప్పుడు చురుగ్గా పనిచేశామని తర్వాత కేసీఆర్ సూచనలో స్లో అయ్యామని అన్నారు. ఇప్పుడు మళ్లీ రేవంత్ లాంటి ఉద్యమ ద్రోహి సీఎంగా ఉండడం తో మళ్లీ ఆక్టివ్ చేస్తున్నామని చెప్పారు. తాను ఏ తప్పు చేయలేదని, తల వంచనని క్లారిటీ ఇచ్చారు.

కీ పాయింట్స్..!

నేను మా డాడీకి వంద లెటర్లు రాసిన.. ఎప్పుడైనా చదివి చించేవారు
నా ఖర్మ ఏంటో ఈ సారి చించలేదు.. ఆ లెటర్ బయటికెలా వచ్చింది
ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదు
లిక్కర్ కేసు టైం లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేద్దామనుకున్నా
రాజకీయ కక్ష తో నీ పై కేసు పెట్టారు..రాజీనామా వద్దన్నారు
కడుపులో బిడ్డను పెట్టుకొని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న
= నన్ను విమర్శించే నాయకులు చేసిన కార్యక్రమాలు ఏంటో చెప్పాలి
నేను వెన్నుపోటు రాజకీయాలు చేయ.. డేర్ గా మాట్లాడుతాను
నేను కన్ ఫ్యూజ్ లో లేను.. క్లారిటీతో ఉన్నా.. కాంగ్రెస్ లో చేరను
కొత్త పార్టీ అవసరం లేదని, ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలు

# కలెక్టరేట్ లో 19 వ జిల్లా పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక కమిటి సమావేశం








రాజమహేంద్రవరం.నివాస్ న్యూస్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతులు ప్రొత్సహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జరిగిందిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వులు.75 ను అనుసరించి జిల్లాలో ఉన్న 92,980 విద్యుత్ కనెక్షన్ లను. సర్వేచేసి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, ఎంటర్ ప్రైజెస్ వివరాలను సేకరించే కార్యక్రమం. జరుగుచున్నదన్నారు. వాటిలో ఇప్పటి వరకు 92336. ఎంటర్ ప్రైజెస్ వివరాలను సచివాలయ ఉద్యోగులు నమోదు చేసినారన్నారు. మన జిల్లాలో రూ.2150 కోట్ల పెట్టుబడితో 3300 మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేయబోయే భారీ పరిశ్రమలఏర్పాటు ప్రగతి ని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో క్లస్టర్ అభివృద్ధి పథకం అనుసరించి, ఏర్పాటు చేయబోయే క్లస్టర్ల ఏర్పాటు ప్రగతి ని విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. గత సమావేశ కాలం నుండి నేటి వరకు సింగల్ డెస్క్ పోర్టల్ నందు వివిధ శాఖల నుండి అనుమతుల కోసం సమర్పించిన 219 దరఖాస్తులస్థితినిఈసమావేశంలోచర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల అభివృద్ధి పాలసీ అనుసరించి 37 పరిశ్రమల కు చెందిన రూ. 67,65,637/- వివిధ రాయితీ దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేసినారు. ఈ సమావేశానికి వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు పరిశ్రమల ప్రోత్సాహక అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిశ్రమలఅధికారిశ్రీవాణిధర్ రామన్ఈ సమావేశంలో చర్చించవలసిన అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. తొలుతహా 18 వ సమా వేశపు అంశాలపై తీసుకున్న చర్యలపై సమావేశం లో సమీక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్.చిన్న రాముడు, డిఆర్ఓ,టి సీతా రామమూర్తి, ఆర్డీవోలు, ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా పరిశ్రమల అధికారి, వణి ధర్ రామన్ , డిటిఓ, ఆర్. సురేష్, జెడి మత్స్య శాఖ టి.నిర్మలాకుమారి,జిల్లా ఎక్స్పోర్ట్ ప్రమో షన్ కమిటీ మెంబర్ ఎన్ వెంక ట్రావు, ఎం ఎస్ ఎం బి అడ్వై జర్, ఏపీ సెరమిక్ అసో సియే షన్ ప్రెసిడెంట్, ఏ జార్జ్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమంతుడు, మహర్షి, మేజర్ సినిమాలకు గద్దర్ అవార్డులు.


Humbled and grateful to see #Srimanthudu, #Maharshi and #Major receive their place at Gaddar Telangana Film Awards...

Special thanks to the Telangana Government for initiating this prestigious honour and celebrating cinema...

Big love to my directors and every hand behind it...

Yours truly,
Mahesh Babu





**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

ఎక్స్ వేదికగా తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హీరో మహేశ్ బాబు.

# టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్.

**కడపలో మహానాడు అద్భుతంగా జరిగింది.**
**జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి**
**మహానాడును విజయవంతం చేసింది.**
**మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారు.**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 30**

నా తెలుగు కుటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి ఏడాది పాలనపై ప్రజల్లో సానుకూలత ఉంది. జూన్ లోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలను ప్రారంభిస్తాం ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా త్వరలోనే క్యాలెండర్ సీఎం చంద్రబాబు

# నంబాల ఎన్‌కౌంటర్‌పై స్పందించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి-కవిత మృతదేహాలను కుటుంబాలకు ఇవ్వకపోవడం దారుణం పోలీసులు మానవత్వం లేకుండా ప్రవర్తించారు-కవిత సరస్వతి పుష్కరాల్లో దళిత ఎంపీ వంశీని అవమానించారు యాదాద్రిలో భట్టిని కిందకూర్చోబెట్టి కించపరిచారు దళితులంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదు-కవిత కాంగ్రెస్‌లో కుల రాజకీయాలు నడుస్తున్నాయి నిమ్నవర్గాలను సీఎం తక్కువగా చూస్తున్నారు-కవిత


# ఎస్‌సి, ఎస్‌టి కేసుల విచారణ వేగవంతం చేయాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భీమవరం : జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఎస్‌సి, ఎస్‌టిల ఆర్థిక అభివృద్ధికి, సంక్షేమానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన కార్యాచరణపై సమీక్షించారు. కమిటీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కుల ధ్రువీకరణపత్రాల జారీలో జాప్యం జరుగుతోందని, ఎస్‌సి, ఎస్‌టిల పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా ఉంటున్నారని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకురాగా గతంలో ఆధార్ ఎన్‌రోల్ అయ్యి ఉండటం వల్ల మరోసారి ఎన్‌రోల్ చేయడానికి సాధ్యపడదని, సంబంధిత పిల్లల వివరాలను సేకరించి ఆధార్ నమోదులో సాంకేతిక ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# ఖరీఫ్ పంట బీమా పథకాలకు నిధులు విడుదల

## 132 కోట్ల 58 లక్షలు విడుదల


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Agriculture & Cooperation Department – Budget Estimates 2025-26 – Budget Release Order for an amount of Rs.1,32,58,00,000/- (Rupees One hundred thirty two crore fifty eight lakh) for timely implementation of the crop insurance schemes in kharif 2025 - Administrative Sanction – Accorded – Orders – Issued.

AGRICULTURE & COOPERATION (AGRI.V) DEPARTMENT

G.O.RT.No. 351 Dated: 30-05-2025

Read the following:

1. From the Director of Agriculture, A.P., Guntur Lr No. AGC02-21025/15/2025, dt.18.04.2025
2. G.O.Rt.No.1756, Finance (FMU-A&C, AHDD&F, CS) Department, dt.26.05.2025.

@@@

O R D E R:-

In pursuance of the Budget Release Order issued by the Finance (FMU- A&C, AHDD&F, CS) Department in the G.O second read above, Government hereby accord Administrative Sanction to the Director of Agriculture, A.P., Guntur, for an amount of Rs.1,32,58,00,000/- (Rupees One hundred thirty two crore fifty eight lakh) from the Budget Estimates provision 2025-26 for the purpose of paying advance premium subsidy to be deposited in the Escrow Account, equivalent to 50% of the State's share of the liability for kharif 2024, for timely implementation of the crop insurance schemes in kharif 2025 in relaxation of quarterly regulations towards meeting the expenditure under the Pradhan Mantri Fasal Bima Yojana (PMFBY) as detailed in the BRO second read above.

2. The Director of Agriculture, Andhra Pradesh, Guntur shall take further necessary action in the matter.


(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH

B.RAJSEKHAR
EX-OFFICIO SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 30**

ఖరీఫ్ పంట 2025 కు రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్ర వాటా 50% సమానమైన వాటాను ముందస్తు ప్రీమియం సబ్సిడీగా చెల్లించడానికి.. పంట బీమా పథకాలను సకాలంలో అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 132 కోట్ల 58 లక్షల నిధులు విడుదలు చేసింది.

# కన్నప్ప సినిమా హార్డ్ డ్రైవ్ మాయం అవడంపై స్పందించిన హీరో విష్ణు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

కన్నప్ప హార్డ్ డ్రైవ్ ను మనోజ్ ఇంట్లో పనిచేసే వారే మాయం చేశారు మనోజ్ ఇంట్లో పని చేసే రఘు, చరిత అనే ఇద్దరు వ్యక్తులే ఈ పని చేశారని, వాళ్ళ సొంతంగా చేశారా లేక ఎవరైనా చెబితే చేశారా అనేది తెలియాల్సి ఉందని పేర్కొన్న హీరో విష్ణు.

# అమరావతి ఎస్ ఎస్ సి వాల్యుయేషన్‌లో లోపాలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 30**

ఐదుగురిని సస్పెండ్ చేసిన పాఠశాల విద్యాశాఖ టెన్త్ పరీక్షల్లో రికార్డు స్థాయిలో.. 66,363 రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు 11,175 స్క్రిప్టుల మార్కులలో లోపాలు గుర్తింపు జూన్ మొదటివారంలో ఆర్వీ, ఆర్‌సీ ఫలితాల పూర్తి ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు చివరి తేదీ ముగియడంతో.. ఆందోళన చెందుతున్న విద్యార్థులు జూన్ 5 నుంచి 10 వరకు ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు.. గడువు పొడిగించాలని పాఠశాల విద్యాశాఖ విజ్ఞప్తి

# నేడు మండల పరిధిలో పింఛన్ల పంపిణీ- ఎండిఓ వెంకటరమణ.



భట్టిప్రోలు **నివాస్ న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకరోజు ముందుగా ఇవ్వటం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్ వెంకటరమణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో మే 31వ తేదీన ఉదయం ఏడు గంటలకే సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్ డబ్బులు అందజేస్తారని ఆమె పేర్కొన్నారు.

# గద్దర్ ఫిల్మ్ అవార్డుల ఉత్తమ చిత్రాలు ఎంపిక!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులు 'లో, గత పదేళ్లుగా 2014-2023,ఉత్తమ చిత్రాలుగా నిలిచిన సినిమాల జాబితా ను విడుదల చేశారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ సినీనటుడు మురళీమోహన్ ప్రెస్‌మీట్ నిర్వహించి ఈ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో నిలిచిన చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమలో వచ్చిన అత్యు త్తమ సృజనా త్మకతకు, సాంకేతిక విలువలకు అద్దం పడుతున్నాయి.

ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్
రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల
మూడో ఉత్తమ చిత్రం: అల్లుడు శ్రీను
2015
ఉత్తమ చిత్రం: రుద్రమదేవి
రెండో ఉత్తమ చిత్రం: కంచె
మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు
2016
ఉత్తమ చిత్రం: శతమానం భవతి
రెండో ఉత్తమ చిత్రం: పెళ్లి చూపులు
మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్
2017
ఉత్తమ చిత్రం: బాహుబలి 2
రెండో ఉత్తమ చిత్రం: ఫిదా
మూడో ఉత్తమ చిత్రం: ఘాజి
2018
ఉత్తమ చిత్రం: మహానటి
రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం
మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం
2019
ఉత్తమ చిత్రం: మహర్షి
రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ
మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం
2020
ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..
రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫోటో
మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలోడీస్
2021




ఉత్తమ చిత్రం ఆర్ఆర్ఆర్
రెండో ఉత్తమ చిత్రం: అఖండ
మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెన
2022
ఉత్తమ చిత్రం: సీతారామం
రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2
మూడో ఉత్తమ చిత్రం: మేజర్
2023
ఉత్తమ చిత్రం బలగం
రెండో ఉత్తమ చిత్రం హనుమాన్
మూడో ఉత్తమ చిత్రం భగవంత్ కేసరి
స్పెషల్ జ్యూరీ అవార్డ్స్
ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు నందమూరి బాలకృష్ణ
కాంతారావు ఫిల్మ్ అవార్డు విజయ్ దేవరకొండ
పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం
బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి - చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు
రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుయండమూరి వీరేంద్రనాథ్

ఈ అవార్డులు తెలంగాణ సినిమా పరిశ్రమకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయ ని, భవిష్యత్తులో మరింత ఉన్నతమైన చిత్రాలు రావ డానికి దోహదపడతాయని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

# త్వరలో టీచర్లకు ఫేషియల్ రికగ్నైజింగ్ బయోమెట్రిక్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ హాజరుపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. బోధనా తరగతులు సమతుల్యంగా జరగడంతోపాటు విద్యా ప్రమాణాలు పెంచి, ఉత్తీర్ణ త శాతాన్ని పెంచాలని భావిస్తోంది. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల దిశా నిర్దేశం చేసిన నేపథ్యంలో విద్యాశాఖ స్పందించింది. కార్పోరేటు, ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఈ మేరకు విద్యాశాఖ సర్కారు స్కూళ్లలో పెద్ద ఎత్తున విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నట్టు సమాచారం. కార్పోరేటుకు ధీటుగా విద్యారంగంలో విద్య తోపాటు క్రీడా రంగంలో సర్కారు స్కూళు ప్రముఖ పాత్ర పోషించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. విధులకు హాజరయ్యే విషయంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం రోజు రోజుకు పెరిగిపోతోం దని ప్రభుత్వం పలు సర్వేల ద్వారా ధృవీకరించుకుంది. రాష్ట్రంలో 623 మంది ఎంఈ వోలు ఉన్నారు. 1700 లకు పైగా కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఉన్నా ఉపాధ్యాయులు విధులకు ఎగనామంపెడుతుండడం పై సర్కారు



సీరియస్ గా ఉంది. పాఠాలు చెప్పేందు కు ఉపాధ్యాయులు చుట్టం చూపుగా వస్తుండడంపై సీరియస్ గా ఉన్న ప్రభుత్వం కట్టడి చేసేందుకు ఫేషియల్ రికగ్నైజింగ్ సిస్టంను తీసుకు వచ్చింది. ఉపాధ్యాయులు సకాలం లో పాఠశాలకు చేరుకొని, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించే లక్ష్యంతో ఈ విధానాన్ని అమలు చేయనుంది. ఉపాధ్యాయు లు ఉదయం 9 గంటలకు రాగానే బయోమెట్రిక్ సిస్టమ్తో ఆన్లైన్లో హాజరును పొందుపరిచి వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# భారీ గంజాయి పట్టివేత.. హైదరాబాద్ కేంద్రంగా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

లారీలో తరలిస్తున్న సుమారు రూ.22 లక్షలు విలువజేసే 730 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా పోలీసులు -వివరాలు వెల్లడించిన దేవరపల్లి సీఐ బీ నాగేశ్వర నాయక్ తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి : లారీలో అక్రమంగా రవాణా చేస్తున్న 730 కేజీల గంజాయిని తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెంలో పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 22 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి దేవరపల్లి సీఐ బీ నాగేశ్వర నాయక్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కు చెందిన కర్రే శ్రీశైలం (ఏపీ 16 టీఎక్స్ 5319) లారీలో ఒడిస్సా మల్కాన్ గిరి ప్రాంతానికి వెళ్ళి గంజాయి తీసుకుని హైదరాబాదులో నర్సిరెడ్డి, యాదయ్యలకు సప్లై చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తామని ఆశ చూపారు. దీంతో శ్రీశైలం మల్కాన్ గిరి వెళ్ళి గంజాయిని తన లారీ సీక్రెట్ కాబిన్ లో నింపుకున్నాడు. తెలంగాణా కు రవాణా చేయటానికి హైవే మార్గంలో దేవరపల్లి మీదుగా వెళుతుండగా డైమండ్ జంక్షన్ దాటిన తరువాత గోల్డెన్ ఫిష్ ధాబా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ అక్రమ గంజాయి రవాణా గుట్టు బయట పడింది. గోల్డెన్ ఫిష్ ధాబా దగ్గర హైవే రోడ్డులో బైక్ ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న జంట అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో లారీ డ్రైవర్ శ్రీశైలం (ముద్దాయి) లారీతో సహా కొవ్వూరు నుంచి నల్లజర్ల పోవు ఎన్హెచ్ 16 సర్వీసు రోడ్డు పక్కన





యర్నగూడెం గ్రామ శివార్లలో ఇటుకల బట్టి వద్ద ఎవరికీ కనబడకుండా లారీని పార్క్ చేశాడు. తమకు అందిన సమాచారం మేరకు గంజాయితో ఉన్న లారీని స్వాధీనం చేసుకుని, ముద్దాయి ని అరెస్టు చేసినట్టు సీఐ నాగేశ్వర నాయక్ తెలిపారు. ఈ కేసులో హైదరాబాదు కు చెందిన నర్సిరెడ్డి, యాదయ్యలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. లారీలో ఉన్న 18 గంజాయి మూటలు (730 కేజీలు), లారీ, ఒక సెల్ ఫోన్, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. ముద్దాయిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించామన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన దేవరపల్లి ఎస్సై, హెచ్సీ వీ చక్రవర్తి, వీ చంద్రశేఖర్, ఆరగవీ రమణ, షేక్ సలీం, పీ రామారావు లను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

# నూరు శాతం క్షయ నిర్మూలనే లక్ష్యం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భీమవరం: జిల్లాలో నూరు శాతం క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టర్ నాగరాణి అధ్యక్షతన టిబి ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా సరే టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని నిక్షరు మిత్రగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం నిమిత్తం నెలకు రూ.600 విలువైన పౌష్టికాహార సరుకులను అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ పథకంపై స్ఫూర్తి పొందిన జిల్లా కలెక్టర్ తాను కూడా నిక్షరు మిత్రలో 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని ఆహారాన్ని అందిస్తానని సమావేశంలో ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి ముందుకు రావాలని, నిక్షరు మిత్రగా నమోదై పౌష్టికాహారాన్ని అందించేందుకు అవసరమైన సరుకులను అందించాలని అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం సమాచారంతో కూడిన వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు.

# గద్దర్ ఫిలిం అవార్డులను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

2014 నుంచి 2023 వరకు ఏడాదికి ఒక ఉత్తమ చిత్రాన్ని పురస్కారాన్ని ప్రకటించిన ప్రభుత్వం

2014 ఉత్తమ చిత్రం-రన్ రాజా రన్
2015 ఉత్తమ చిత్రం రుద్రమదేవి
2016 ఉత్తమ చిత్రం శతమానం భవతి
2017 ఉత్తమ చిత్రం బాహుబలి కంక్లూషన్
2018 ఉత్తమ చిత్రం మహానటి
2019 ఉత్తమ చిత్రం మహర్షి
2020 ఉత్తమ చిత్రం అలా వైకుంఠపురంలో
2021 ఉత్తమ చిత్రం ఆర్.ఆర్.ఆర్
2022 ఉత్తమ చిత్రం సీతారాం
2023 ఉత్తమ చిత్రం బలగం
స్పెషల్ జ్యూరీ అవార్డ్స్ ప్రజా కవి కా లోజి
బాలకృష్ణ ఎన్.టి.ఆర్ నేషనల్ ఫిలిం అవార్డు
గద్దర్ ఫిలిం అవార్డులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
పి విజయ్ దేవరకొండ కాంతారావు అవార్డ్
మణిరత్నం కు పైడి జయరాజు ఫిలిం అవార్డు
అట్లూరి పూర్ణచంద్రరావు నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిలిం అవార్డు
సుకుమార్ కు బి.ఎన్.రెడ్డి ఫిలిం అవార్డు

# డాక్టర్ల నిర్లక్ష్యంతో మహిళ మృతి?



నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ మే 30

నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ఓ ప్రవేట్ ఆసుపత్రి లో డాక్టర్ల నిర్లక్ష్యంతోశు క్రవారం ఉదయం ఓ మహిళ మృతి చెందింది, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడిగల్ గ్రామానికి చెందిన మహిళ గత కొద్దిరోజులుగా వెన్ను నొప్పితో బాధపడుతుం డగా ఆ మహిళను మూడు రోజుల క్రితం స్థానిక ఆసుపత్రికి తీసుకు రాగా, గురువారం రాత్రి ఆమెకు వెన్నుపూసకు సంబంధించి సర్జరీ చేశారు. ఆపరేషన్ చేసిన అనం తరం వెంటిలేటర్ పైనే ఉంచారని శుక్రవారం ఉద యం పరిస్థితి విషమించి మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. గుండెపోటుతో ఆమె మృతి చెందిందని వైద్యులు తెలపడంతో మృతురాలి బంధువులు మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆస్పత్రి ఎదుట బైఠాయించి వైద్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైద్యుల నిర్లక్ష్యం కారణం గానే తన భార్య మృతి చెందిందని ఆమె భర్త సురేశ్ ఆరోపించాడు. మృతురా లు రాధిక కు ఐదేళ్ల పాప ఉన్నట్లు తెలిసింది. మృతురాలి బంధువుల ఆందోళనతో భారీగా పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. నగర సీఐ శ్రీనివాసరాజ్ ఆధ్వర్యంలో బరిగా పోలీసులు మోహరించారు. రాధిక మృతికి కారణమైన వైద్యులను అరెస్టు చేసే వరకు కదిలేది లేదని మృతురాలు బంధువులు పోలీసులతో వాగ్వివాదా నికి దిగారు. సుమారు 5, 6 గంటల తర్వాత గొడవ సద్దుమణిగింది. అనంతరం ప్రతిభా ఆసుపత్రి యాజ మాన్యం, వైద్యులు మీడి యాతో మాట్లాడుతూ వెన్నపూసకు సంబంధించి ఆపరేషన్ పూర్తి చేశాక రక్తస్రావం ఎక్కువగా జరిగిందని, అది జన్యు పరమైన లోపం ఉండడం తోనే జరిగిందని తెలిపారు. చికిత్స పొందుతూ సడెన్ గా కార్డియాకు అరెస్టు అయి మృతి చెందిందని వైద్యుల ఆరోపణ.

# రేపే మిస్ ఇండియా ఫైనల్ కాంపిటీషన్




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ వేదికగా అంగరంగ వైభవంగా ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీలు తుదిదశకు చేరుకున్నాయి. కొన్ని గంటల వ్యవధిలోనే విజేత ఎవరో తెలనుంది. శనివారం మే 31న మిస్ వరల్డ్ పోటీల గ్రాండ్ ఫైనల్ నిర్వహించనున్నారు. దీని కోసంహైదరాబాద్ హైటెక్స్‌లో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫైనల్ నిర్వహణకు సర్వం సిద్ధం అయినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మిస్ వరల్డ్ విన్నర్ ప్రైజ్ మనీపై ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు సుమారు 110కి పైగా దేశాల నుంచి సుందరీమణులు తరలి వచ్చారు. వీరిలో గ్రాండ్ ఫినాలేకు 40 మంది కంటె స్టెంట్లు ఎంపికయ్యారు. వీరిలో నుంచి ఒక్కరు మిస్ వరల్డ్ కిరీటం దక్కించుకోను న్నారు. విజేతకు మిస్ వరల్డ్ కిరీటంతో పాటుగా కళ్లు చెదిరే ప్రైజ్ మనీ కూడా లభిస్తుంది. విజేతకు 1 మిలియన్ డాలర్ అంటే మన కరెన్సీలో చెప్పాలంటే 8.5 కోట్ల రూపాయలు దక్కు తాయి. ఈ ప్రైజ్ మనీ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్, ప్రధాన స్పాన్సర్ల ద్వారా లభిస్తుంది.ఇక ఫైనల్ వేడుకను వీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా.. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. 150 దేశాల్లో మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ పోటీని లైవ్ టెలికాస్ట్ చేయనున్నారు. మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. కార్యక్రమం సజావుగా జరిగేందుకు సైబరాబాద్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, పర్యాటక శాఖ అధికారులు సమన్వయంతో భద్రతా చర్యలు పర్యవేక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ పోటీల్లో భాగంగా రెడ్ కార్పెట్ ఈవెంట్ శనివారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభం అవుతుంది. ఫైనల్ పోటీ..సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమై రాత్రి 9:20 గంటలకు ముగుస్తుంది. ఇక ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమాన్ని వీక్షించడానికి సుమారు 3,500-4,000 మంది అతిథులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పాసులు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించనున్నారు.

# గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఫలితాలు విడుదల



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30

తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954, గ్రామ పాలన అధికారుల పోస్టులు మంజూరు చేశారు. గ్రామ పరిపాలనను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 10,954 మంది గ్రామ అధికారులను నియమించనుంది.. గత ప్రభుత్వం వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడం తో పాటు వీఆర్వో వీఆర్ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో విలియం చేసింది, తాజాగా సీఎం రేవంత్ రెడ్డి, సర్కార్ మళ్లీ గ్రామ పరిపాలన అధికారు లను నియమించాలని నిర్ణయం తీసుకుంది... ఇందుకోసం రెండు రోజుల క్రితం పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం శుక్రవారం జిపిఓ పరీక్ష ఫలితాలు విడుదల చేసింది,10,954 పోస్టులకు గాను 3,550 మంది ఎంపిక య్యారు.telangana gov in/ లోకి వెళ్లి ర్యాంకు లిస్టు చూసుకోవచ్చు.. ఎంపికైన వారిని జూన్ 2వ తేదీన నియామక పత్రాలు అందించేఅవకాశం ఉంది..

# బస్తీ దావఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ మే 30

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ ప్రగతి లో భాగంగా 13 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన బస్తీ దావఖాన ను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడు తూ... ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని, పట్టణ పేదలకు మరింత చేరువగా అత్యవసర వైద్యం అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు నేడు బస్తీ దవాఖానాలు ప్రారంభించామన్నారు. దీంతో ఇక్కడి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయని, తెలిపారు. బస్తీ దవాఖానాల్లో అవుట్?పేషెంట్? సేవలు అందించ డం పాటు స్వల్పంగా అనారోగ్యం బారిన పడిన వారికి తక్షణ వైద్య చికిత్స అందించడంతో పాటు టీకాలు, కుటుంబ నియంత్రణ, వైద్య పరమైన కౌన్సిలింగ్ ఇస్తారన్నారు. దవఖానకు వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా ఉండాలని ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి సూచించారు. ఇక్కడి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని బస్తీ దావఖానను ప్రారంభిం చడం జరిగిందన్నారు.



# రండిపరిక్షించండిఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి

**ఢిల్లీ సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం**
**రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన ఏపీ సీఎం**
**అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపు**
**2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధమని ప్రకటన**
**ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తుల తయారీకి పారిశ్రామిక వేత్తలు సిద్ధం కావాలన్న చంద్రబాబు**
**సీఎం సమాధానాలపై పారిశ్రామిక వేత్తల హర్షం స్టాండింగ్ ఓవేషన్ తో గౌరవించిన సీఐఐ ప్లీనరీ**

ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 30

ఢిల్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఢిల్లీ వేదికగా జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆర్థికాభివృద్ధి - సుస్థిరత - ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్ అనే అంశంపై సీఐఐ స్పెషల్ ప్లీనరీ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇదే సందర్భంలో పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.. రూపొందించిన విధానాలను సీఎం వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ -2047లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని కోరుతున్నట్టు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. “ప్రస్తుతం సీబీఎన్ అనే బ్రాండ్ ద్వారా ఏపీకి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాం. క్రెడిబిలిటి అనేది రాత్రికి రాత్రి వచ్చేది కాదు. ఏపీకి రండి.. పరీక్షించండి.. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి. 2026 దేశంలోనే మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతిలో ఏర్పాటు అవుతుంది. దీన్ని పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలి. క్వాంటం కంప్యూటింగ్ విస్తృతం అవుతోంది. డ్రోన్స్, ఐఓటీ, సెన్సార్లు ఇలా వివిధ రకాల సాంకేతికతతో రియల్ టైమ్ డేటా అందుబాటులోకి వస్తోంది. ప్రస్తుతం ఈ రంగాల్లో పెట్టుబడిదారులు అవసరం. భవిష్యత్తులో ఈ రంగానికి మంచి డిమాండ్ ఉంది. దీనికి అమరావతి కేంద్రం కానుంది. టీసీఎస్,ఐబీఎం,ఎల్ అండ్ టీ సంస్థలు సంయుక్తంగా అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నదే మా నినాదం. బీపీసీఎల్ రిఫైనరీ రామాయపట్నం వద్ద వస్తోంది. డేటా సెంటర్ , అనలటిక్స్ తో కూడిన క్యాంపస్ విశాఖలో ఏర్పాటు చేయాలని గూగుల్ ను ఆహ్వానించాం. పారిశ్రామిక వేత్తలు ఎవరు వచ్చినా వారికి ఎర్రతివాచీతో ఆహ్వానం పలుకుతాం. ధరఖాస్తు పెట్టినప్పటి నుంచి భూ కేటాయింపు, ఇతర అనుమతులివ్వటం మా బాధ్యత. రికార్డు టైములోనే అన్ని క్లియరెన్సులు ఇస్తామని మీకు హామీ ఇస్తున్నాం. ఏపీలో ఇప్పుడు సౌర,పవన,పంప్డ్ ఎనర్జీ లాంటి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కేంద్రంగా మారుతోంది. పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈ రంగాల్లో వస్తున్నాయి. రాయలసీమలో కొత్తగా హైటెక్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం. ఐదు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతిలో ఫ్యూచర్ లీడర్లను తయారు చేయడం కోసం గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం.” అని చంద్రబాబు పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

నాడు.. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రమోట్ చేయడమే నా అజెండా..

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని ప్రమోట్ చేసిన విషయాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. “దావోస్ లాంటి చోట్లకు వెళ్తే ఓట్లు రావు కొందరు చెప్పారు. ఉమ్మడి ఏపీకి పెట్టుబడులు తేవాలనే లక్ష్యంతో ఓట్ల గురించి పట్టించుకోకుండా నేను ధైర్యం చేసి వెళ్లాను. 1995 నుంచి నిరంతరం దావోస్ లో ప్రపంచ ఆర్ధిక సదస్సుకు హాజరు అవుతునే ఉన్నా. ప్రజా జీవితంలో ఉన్న వారు ప్రజల సంపద పెంచడానికి చూడాలి. సంపద పెరిగితేనే ప్రజలకు తిరిగి ఇవ్వగలం, సంపద సృష్టిస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేయగలం. నాడు హైదరాబాదులో సీఐఐ సహకారంతో ఓ గ్రీన్ బిల్డింగ్ ను నిర్మించగలిగాం. సీఐఐ భాగస్వామ్యంతో పెట్టుబడుల సదస్సులు చాలా సార్లు నిర్వహించగలిగాం. హైదరాబాద్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉంది. దేశంలోనే అత్యంత ఎక్కువ తలసరి ఆదాయంగా ఉన్న నగరంగా ఉంది ఆదాయం సమకూరుస్తోంది. నేను పరిశ్రమల్ని ప్రోత్సహించే వ్యక్తిని సీఐఐ నుంచి ఒక పరిశ్రమ- పెట్టుబడి వచ్చినా మాకు మంచిదే. 1991లో మనం ఆర్ధిక సంస్కరణలు మొదలు పెట్టాం. ఆ సమయంలో తప్పనిసరిగా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. ఈ విషయంలో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావును కూడా నేను అభినందిస్తాను. 1990 తర్వాత సమాచార విప్లవం, ఇంటర్నెట్ విప్లవం మొదలైంది. ఏపీలో నాడు తీసుకున్న సంస్కరణల వల్ల ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా ఐటీ నిపుణుల్లో 30 శాతం మంది తెలుగువారే కనిపిస్తారు. సాంకేతికతను అందిపుచ్చుకున్న తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. ఇది నేను అరెస్టైన సమయంలో 80 దేశాల్లో పని చేసే ఐటీ ఉద్యోగులు వీధుల్లోకి వచ్చారు. అప్పుడే తెలుగువారు ఇన్ని దేశాల్లో పని చేస్తున్నారని ప్రపంచానికి తెలిసింది. ఇప్పుడూ అదే పని ఉన్నా.. విభజన ఆంధ్రప్రదేశ్ ను ప్రమోట్ చేస్తున్నా. హైదరాబాదును అభివృద్ధి చేసిన నాకు ఇప్పుడు అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చింది. ఓ గ్లోబల్ గ్రీన్ సిటిగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇందులో పరిశ్రమలు భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం. వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు చేస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటమే మా లక్ష్యం. మిడిల్ ఇన్ కమ్ గ్రూప్ కు మాత్రమే పరిమితం కాకూడదు. తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాం.

ప్రపంచంలో అగ్రభాగాన భారత్..

ప్రపంచంలో భారత్ ను ఆర్ధిక శక్తిగా ఎదిగేలా ప్రధాని మోడీ చేసిన కృషిని.. తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు వివరించారు. “భారత్ కు చెందిన పారిశ్రామికవేత్తలే ప్రపంచం మొత్తానికి సాంకేతిక సేవలు అందిస్తారనటంలో సందేహం లేదు. మన దేశానికి ప్రధానిగా నరేంద్ర మోదీ ఉండడం అత్యంత సానుకూలమైన అంశం. ప్రస్తుతం 4 అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా భారత్ ఉంది.




మరికొన్నేళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా ఉంటాం. అప్పుడు మనకు పోటీయే ఉండదు. పాలనలో అత్యుత్తమమైన విధానాలు అవసరం అవుతాయి. మంచి విధానాలు ఉంటే భారత్ ను ఎవరూ చేరుకోలేరు. చైనా, అమెరికా లాంటి దేశాలు పోటీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉత్పత్తుల నాణ్యతపై మనం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సి ఉంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మన పరిశ్రమలు, ఐటీ ఉత్పత్తులు ఉంటేనే మనం రాణించగలం. గతంలో ఐటీని విస్తృతంగా ప్రోత్సహించాను. కేవలం బీపీఓ రంగానికే పరిమితం కాకుండా ఐటీ ఉత్పత్తులపై దృష్టి పెట్టి ప్రపంచానికి అందించాం. ప్రస్తుతం ఐటీ లేదా, ఇతర మాన్యుఫాక్చరింగ్ ఉత్పత్తుల విషయంలో ప్రపంచ శ్రేణి ప్రమాణాలను అందుకోవటంలో కొంత వెనుకపడి ఉన్నాం. దీన్ని అధిగమిస్తే మనల్ని ఎవరూ అందుకోలేరు. గతంలో ఎంట్రప్రెన్యూర్స్ అంటే ఆంధ్రాప్రెన్యూర్స్ అనే పేరుంది. ఇప్పుడు భారత్ ప్రజలంటేనే ఎంట్రప్రెన్యూర్ అనే పేరు వచ్చింది.సాంకేతికత పెరిగి వర్చువల్ గా పనిచేసే సంస్కృతికి అలవాటు పడుతున్నాం. గంటల ప్రాతిపదికన కూడా ఆదాయం వచ్చేలా ఉపాధి అవకాశాలు పెరిగాయి. సంపద సృష్టిలో స్టార్టప్ కంపెనీలు కీలకం. దీనికి అనుగుణంగా ఏపీలో విధానాలను రూపొందిస్తున్నాం.భారత్ కు ప్రస్తుతం అత్యుత్తమ సమయం - మోదీ లాంటి మంచి దార్శనిక నేత కూడా మనకున్నారు. రొటీన్ బిజినెస్ లు వద్దు.. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ, బిజినెస్ గ్లోబల్లీ అనేది మన విధానం కావాలని ఆకాంక్షిస్తున్నా.

వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ...

సీఐఐ వార్షిక ప్లీనరీలో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. జాతీయ స్థాయిలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఏపీలో ఏమేం చర్యలు తీసుకొంటున్నారన్న ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానమిస్తూ.. “మనకు నైపుణ్యం ఉన్న మానవ వనరులు చాలా అవసరం ఉంది. దీనికి అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు అవసరం అవుతాయి. నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీలోనూ కొన్ని ఉత్తమ విద్య సంస్థలు వస్తున్నాయి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తోనూ ఆరోగ్యం, వ్యవసాయం లాంటి అంశాలపై పనిచేస్తున్నాం. సాంకేతికత ఉంటేనే సరిపోదు దాన్ని క్షేత్రస్థాయిలో అమలు పరిస్తేనే ఫలితాలు వస్తాయన్నది నా విశ్వాసం. అందుకే ఏపీలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నాం, ఏపీలో ఫలితాలు వస్తే దేశమంతా దాన్ని అనుసరించవచ్చు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ లాంటి వారి నుంచి ఆలోచనల్ని తీసుకుని నైపుణ్యాభివృద్ధి చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు ను ఏపీలో నిర్మిస్తున్నాం, సముద్రంలోకి వృధాగా పోయే 2 వేల టీఎంసీల నీటి నుంచి 200 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టు నిర్మిస్తున్నాం. ఇది పూర్తి అయితే రాష్ట్ర సస్యశ్యామలం కావడంతో పాటు.. సంపద అందరికీ అందుతుంది. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల్ని కూడా అనుసంధానించాలన్నది మా ప్రయత్నం. అలాగే సర్క్యులర్ ఎకానమీ దిశగానూ ఏపీలో ప్రణాళికలు చేపడుతున్నాం. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా సుస్థిర ఆర్ధిక వ్యవస్థను సాధించాలన్నది మా ప్రయత్నం.ఏపీ ఇప్పటికీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రమే జీఎస్టీపీలో 35 శాతం వ్యవసాయం ద్వారానే వస్తోంది. అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్ గా ఉంది . ఈ తరహా ఉత్పత్తులు ఉపాధిని సంపదను సృష్టిస్తాయి. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలతో పాటు పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాలంలో స్మార్ట్ వర్క్ అనేదే కీలకం, నైపుణ్యాలు పెంచుకోవటమే సరైన విధానం. గతంలో ఐటీ విప్లవం వచ్చినప్పుడు కూడా ఉద్యోగాలు పోతాయని అపోహ ఉండేది. పర్యాటక రంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నాం, ఎక్కువ సంఖ్యలో హోటళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. వచ్చే ఐదేళ్లల్లో 50 వేల హోటల్ రూంలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతీ సమయంలోనూ సవాళ్లు, అవకాశాలు ఉంటాయి అందులో అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ఏపీని.. ఏపీలోని యువతను సిద్దం చేస్తున్నాం. అమరావతిలో పెద్ద ఎత్తున వివిధ నిర్మాణాలు జరగాల్సి ఉంది. నిర్మాణ రంగంతో పని చేయటానికి మేం సిద్ధం. వయబులిటి గ్యాప్ ఫండింగ్ వంటి విధానాల ద్వారా అభివృద్ధి, పీ-4-జీరో పావర్టీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా కృషి చేస్తున్నాం.

స్టాండింగ్ ఓవేషన్ తో సీఎంకు గౌరవం..

సీఎం చంద్రబాబు చేసిన కీలక ప్రసంగానికి.. పారిశ్రామిక వేత్తలు అడిగిన వివిధ ప్రశ్నలకు సీఐఐ వార్షిక సదస్సు స్టాండింగ్ ఓవేషన్ తో గౌరవించింది. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు సంజీవ్ పురి తదితరులు చంద్రబాబును సత్కరించారు.

# కొత్తగూడెం జిల్లాలో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు




**కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మే 30**

మావోయిస్టుల కోసం తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అడవుల్లో భద్రతా దళాలు మావోయి స్టులు సంచరించిన స్థావరా లను అణువు అణువు జల్లెడ పడుతున్నాయి. ఇటీవల కర్రే గుట్టలు, నారాయణపూర్, మాడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌం టర్‌లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావుతో సహా పదుల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ ఆర్థిక సాయం చేస్తామని, జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచే సుకుంది. ఈరోజు కొత్తగూడెంలో మొత్తం 17 మంది మావో యిస్టులు ఎస్పీ రోహిత్ రాజు ఎదుట లొంగిపోయా రు. అందులో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు. అయితే, లొంగిపోయిన వారంతా బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన మావోయి స్టులుగా పోలీసులు గుర్తించారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు వసతులు కల్పిస్తామని, వారి భవిష్యత్తుకు పూర్తి హామీ ఇస్తున్నామని ప్రకటించారు.

# సీఎం ఆర్ చెక్కుల పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 30**

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న గారి సూచనల మేరకు,

ఈరోజు మంగపేట మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇటీవల కొన్ని అనివార్య కారణాల వాళ్ళ ధవాఖాన ఖర్చుల నిమిత్తం మండలం లోని వివిధ గ్రామాలలోనీ లబ్ధిదారుల వివరాలు...

1) జవంగుల రవీంద్ర మంగపేట
1,40,000 వేల రూపాయలు
2) శతకోటి రస్మిత c/o సాయిబాబా
నర్సింహాసాగర్
30,000 వేల రూపాయలు
3)కొమ్ము రాకేష్ c/o రవి
నర్సింహాసాగర్
42,500 వేల రూపాయలు
4) తోకల బాబు c/o సమ్మయ్య
రమణక్కపేటజి
24,000 వేల రూపాయలు
5) శానం లక్ష్మి నర్సయ్య s/o గౌరయ్య
తిమ్మంపేట
17,500 వేల రూపాయలు
6) అబ్బు స్వర్ణలత c/o మల్లయ్య
తిమ్మ0పేట
29,000 వేల రూపాయలు
7) గుండు లలిత c/o తిరుపతయ్య
తిమ్మాంపేట
35,000 వేల రూపాయలు
8) బట్ట మురళి c/o మురళి
బీసీ కాలనీ రమణక్కపేట
1,40,000 వేల రూపాయలు
9) కొత్తపల్లి రామ w/o సారయ్య
బుచ్చ0 పేట
44,000 వేల రూపాయలు
10) మేడి పుష్పవతి w/o సుబ్బయ్య
రాజుపేట (దేవ నగారం)
53,500 వేల రూపాయలు
11) m దేవి d/o పాపయ్య
కమలాపురం
54,000 వేల రూపాయలు
12) చింతానిప్పుల లక్ష్మి c/o రవీందర్
కమలాపురం
19,000 వేల రూపాయలు
13) పులి మరియమ్మ w/o రామ చంద్రు
కోమటిపల్లి
14,000 వేల రూపాయలు
14) అల్లా శ్రీనివాస్ c/o శ్రీనివాస్
మల్లూరు 37,500
15) ఏంపల్లి నగేష్ c/o సమ్మయ్య
మల్లూరుజి
20,000 వేల రూపాయలు
16) వనం సర్వేషంc/o సర్వయ్య
మంగపేట

28,000 వేల రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి,ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, గ్రామ అధ్యక్షులు సదయ్ హుసేన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మైబూబ్ ఖాన్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, నియోజకవర్గ యూత్ కార్యదర్శి ఉజ్వల్,డాక్టర్ రాంబాబు,బసరికాని హరికృష్ణ, పల్లె శోభన్, బసరికాని నాగార్జున, బోడ బొర్రయ్య,తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇల్లు కావాలంటే లంచం తథ్యం..!”

## ప్రజాపాలన ఉచిత పథకం దుర్వృత్తాంతం..!



**నివాస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి ౼ మే 30, ములుగు జిల్లా**

ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లాభం అర్హులకు కాకుండా... ఆక్రమణ దారులకు పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత ఉన్నా... లంచం ఇవ్వలేకపోతే ౼ ఇల్లు కాదంటున్నారు. ప్రభుత్వం నిస్సహాయ ప్రజలకు ఆశగా అందించిన పథకం, కొన్ని కాంగ్రెస్ అనుబంధ కార్యకర్తల చేతుల్లో దోపిడీ ముష్కరత్వానికి కేంద్రంగా మారిందని బాధితుల వాపారు.

కాంగ్రెస్ నాయకులదే హవా.. !

“ఇల్లు కావాలంటే ?10,000 నుంచి ?50,000 వరకు ఇవ్వాలి!”

ఇదే మాటలతో జాకారం, మల్లంపల్లి, జంగాలపల్లి, బండారుపల్లి, వెంకటాపురం తదితర గ్రామాల్లో పలువురు బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కొందరైతే డబ్బులు ఇచ్చినా ఇప్పటి వరకు పేర్లే నమోదు కాలేదని, అడిగితే సమాధానం కూడా రావడం లేదని చెబుతున్నారు.

“ఇల్లు వస్తుందని నమ్మి అప్పులుపోయాం. మా నమ్మకాన్ని వాడుకుని మోసం చేశారు” అని ఓ మహిళ గుండెవిసురుతో చెబుతుంది.

ప్రభుత్వ నిర్లక్ష్యం.. !

ఇల్లు ఇవ్వాలంటే లంచం ౼ ఇది ఎలా న్యాయంగా కనిపించగలదు?

ప్రజా పాలన అంటే – అర్హులకు న్యాయం. కానీ ఇప్పుడు... అర్హత కన్నా డబ్బు ఉన్నవారికే ఇల్లు అంటే, ఇది ప్రజాస్వామ్యానికి గాయం అవుతుంది.

ఇందిరమ్మ ఇంటి తలుపు... నిస్సహాయుల కన్నీళ్లకు మూసుకుపోతూ, లంచాల కిటికీకి తెరుచుకుంటుందంటే ౼ అది పాలనకు మరణఘంటికే అవుతుంది.

“ఇందిరమ్మ” పేరు తగిలించుకుని డబ్బులు దోచుకుంటున్నవారికి శిక్ష తప్పదు! ఇదే అంశంపై బాధితులు స్థానిక మీడియా, ప్రముఖులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం బయటపడింది.

కొన్ని కేసుల్లో వసూలు చేసిన లెక్కలు, పేర్ల జాబితాలు, ఫోన్ రికార్డులు లాంటి ఆధారాలు కూడా ఉన్నట్లు సమాచారం.

సీరియస్‌గా తీసుకోని ప్రభుత్వం ౼ నేరుగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

ప్రజల డిమాండ్లు

1. వసూలు చేసిన వ్యక్తులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
2. డబ్బులు ఇచ్చిన బాధితులకు తమ మొత్తం తిరిగి చెల్లించాలి.
3. ఇందిరమ్మ ఇళ్ల జాబితాను పారదర్శకంగా వెలిబుచ్చాలి.
4. ఎంపిక ప్రక్రియలో అన్ని పార్టీల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయాలి.
5. మంత్రి సీతక్క తక్షణమే జోక్యం చేసుకోవాలి ౼ లేకుంటే స్థానికంగా ప్రజలు కాంగ్రెస్ పట్ల నమ్మకాన్ని కోల్పోతారు.

ఇందిరమ్మ పథకం పేరు... ఇప్పుడు బాధితుల కన్నీటికి మారుపేరవుతోంది..!

ప్రజల ఆకాంక్షలను ఆకలిగొన్న విధంగా ౼ “ఇల్లు” పథకాన్ని లాభదాయకమైన వ్యాపారంగా మార్చడం దారుణం. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, న్యాయం జరిగేలా చూడకపోతే ౼ “ఇందిరమ్మ” పేరుతో అబద్ధాల ఇంటిని కట్టిన వారిపై ప్రజల తీర్పు ఖచ్చితంగా వస్తుంది.

ఇల్లు కాదు ౼ న్యాయం కావాలి!

ఇందిరమ్మ పేరు కాదు ౼ విలువ కావాలి!

ఇది ఒక్క పథకం విషయంలో కాదు. ఇది ప్రజా విశ్వాసం ప్రశ్న.

ప్రభుత్వం జోక్యం చేసి ౼ ఈ దుస్థితికి చెక్ పెడితే తప్ప, ములుగు జిల్లా ప్రజల గొంతు మౌనంగా ఉండదు..!

# గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం – తూనుగుంట్ల.



భట్టిప్రోలు **నివాస్ న్యూస్ ప్రతినిధి** మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు బాపట్ల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించి నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని కలిసిభట్టిప్రోలు గ్రామానికి చెందిన పలు సమస్యలు,పలు విషయాల పరిష్కారం గురించి వినతి పత్రాన్ని శుక్రవారం ఉదయంకలెక్టర్కార్యాలయములో వినతిపత్రం అందించినట్లు తెలిపారు.సదరు సమస్యల పరిష్కారానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోనున్నట్లు సాయిబాబా పేర్కొన్నా రు.కలెక్టర్ ను కలసిన వారిలో డొక్కు శ్రీనివాసరావు,గార్యాల అచ్చయ్య,గార్యాల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# నూతన వధువులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ వ్యాపార వేత్త దువ్వూరు కళ్యాణ్ రెడ్డి

కొడవలూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం పెమ్మ రెడ్డి పాలెం పంచాయతీకి చెందిన బద్దిపూడి ప్రేమ్ కుమార్ తనయుడు తెలుగుదేశం పార్టీ కొడవలూరు మండల యువ నాయకుడు సూర్య – ప్రిన్స్ ల వివాహము కోవూరు బైపాస్ రోడ్ లోని (ఏ సి సి) కళ్యాణ మండపంలోవివాహా వేడుకకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ వ్యాపారవేత్త దువ్వూరు కళ్యాణ్ రెడ్డి మరియు కొడవలూరు మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఆ యువ నేత చేసిన సేవా కార్యక్రమం వల్ల అభిమానులు ఎక్కువమంది వివాహామునకు హాజరయ్యారు

# స్త్రీ నిధి సంస్థ మహిళల ఆర్థిక సాధికారత కోసం కృషి చేస్తుంది : తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నది కోసం చేపట్టిన కార్యక్రమాలన్నింటినీ శ్రీనిధి సంస్థ విజయవంతం చేస్తుంది

ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళా ఆర్థిక సాధికారత కోసం ఎన్నో లక్ష్యాలను నిర్దేశించారు అందుకే స్త్రీ నిధి సంస్థలు త్వరలో నియామకాలను చేపడతాం నియామకాల ఫైల్ ను త్వరలో క్లియర్ చేస్తాం శ్రీనిధి లో ఉన్న 163 ఖాళీలను త్వరలో భర్తీ చేస్తాం స్త్రీ నిధి కోసం హిమాయత్ నగర్ లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని కేటాయిస్తున్నాం త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఎస్ హెచ్ జి లలో కొత్త సభ్యులను చేర్చుకుంటాం సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వటంతో తిరిగి మన రాష్ట్రంలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు అడుగుపెట్టాయి 26% వడ్డీలు వసూలు చేస్తూ మహిళా సంఘాలను వేధిస్తున్నాయి మైక్రో ఫైనాన్స్ సంస్థల వైపు మహిళలు వెళ్లకుండా సేర్ఫ్, మెప్మా, స్త్రీనిధి కృషి చేయాలి మహిళలు మైక్రోఫైనాన్స్ సంస్థను ఆశ్రయించవద్దు ఎలాంటి వేధింపులు, వడ్డీల భారాలు లేకుండా ప్రభుత్వం ద్వారా రుణాలిపిస్తుంది ఈ అవకాశాన్ని మహిళా సంఘాలు వినియోగించుకోవాలి మహిళా బ్యాంకు గా స్త్రీ నిధి తన ఘనతను చాటుతోంది కమర్షియల్ బ్యాంకులకు మించి స్త్రీ నిధి బ్యాంకు సేవలందించాలి స్త్రీ నిధి ఇచ్చే ప్రతి రూపాయి ఈ రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుంది స్త్రీనిధి బోర్డు సభ్యులందరికీ అభినందనలు స్త్రీనిధి ప్రోత్సాహంతో మహిళలు నలుగురికి ఉపాధి చూపగలుగుతున్నారు మహిళలను ఆపత్కాలంలో ఆదుకునే బ్యాంకుగా స్త్రీనిధి నిలవడం అభినందనీయం అందుకే స్త్రీ నిధిని మరింత బలోపేతం చేయాలి ఆ దిశలో ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో ఉంటుంది స్త్రీనిధి ద్వారా ఒక్కో మండలంలో మహిళా సంఘాల ద్వారా ఒక్కో పరిశ్రమను చేపట్టాలి పలు కీలక అజెండాలకు ఆమోదం తెలిపిన స్త్రీ నిధి మేనేజ్మెంట్ బోర్డ్

# ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్లతో మంత్రి సీతక్క ప్రత్యేక సమావేశం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 30**

ప్రాంతాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై పీవోలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి సీతక్క హాజరైన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఏటూరు నాగారం ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర, ఉట్నూరు ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, ఐటీడీఏ భద్రాచలం పిఓ రాహుల్, ఇతర అధికారులుమంత్రి సీతక్క ప్రతి ఐటీడీఏ పరిధిలో ట్రైబల్ మ్యూజియం, విద్యార్థులకు లైబ్రరీ రీడింగ్ హాల్స్ ఏర్పాటు చేయాలిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను టాప్ ప్రయారిటీగా తీసుకోవాలి రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ గిరిజన వికాసాన్ని విజయవంతం చేసి చూపించాలి పాఠశాలలు తెరుచుకునే లోపు వాటి మరమ్మత్తులను పూర్తి చేయాలి ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో వాగులు వంకల మీద బ్రిడ్జను నిర్మించే ల కార్యాచరణ సిద్ధం చేయాలి ఐటీడీఏ పరిధిలో అంగన్వాడీల బలోపేతం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి ఆదివాసి గిరిజన పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలి మేడారం జాతర కోసం అవసరమైన రహదారుల నిర్మాణం, మౌలిక వస్తువుల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి మరింత నిబద్ధతతో అంకితభావంతో పనిచేయాలని ఐటీడీఏ పీఓ లను శాలువాలతో సత్కరించిన మంత్రి సీతక్క

# తూర్పుగోదావరి జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మీ రాజానగరం లోని జి. ఎస్. ఎల్ మెడికల్ కాలేజీ లో ఉన్న మనసా మానసిక చికిత్స కేంద్రాని సందర్శించారు.




రాజమహేంద్రవరం**నివాస్ న్యూస్ ప్రతినిధి** శుక్రవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మీ రాజానగరం లోని జి. ఎస్. ఎల్ మెడికల్ కాలేజీ లో ఉన్న మనసా మానసిక చికిత్స కేంద్రాని సందర్శించారు. ఈ విభాగంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు మరియు ఇతర వివరాలను గురించి సదరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక రుగ్మతల నుండి పూర్తిగా ఉపశమనం పొందిన వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలిపేందుకు తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సహకారం అందిస్తామన్నారు. మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న వారితో మరియు వారి కుటుంబ సభ్యులు తో కార్యదర్శి గారు మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రి అందిస్తున్న సదుపాయాలు, వైద్యులు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ తగు జాగ్రత్తలు పాటిస్తే త్వరగా కోలుకోవచ్చని అన్నారు.

# వర్షం దెబ్బకు నిడదవోలు స్విచ్ ఆఫ్

## జలమయం అయిన రోడ్లు విద్యుత్ కట్ ఎన్ని సంవత్సరాలైనా వీడని సమస్య

**నివాస్ న్యూస్ ప్రతినిధి** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో కొద్దిపాటి వర్షం కురిసిన నీళ్ల మయంగా మారుతుంది పట్టణంలో బస్టాండ్ ఏరియాలో వాహనాలు కూడా మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది రాత్రి కురిసిన వర్షానికి డ్రైనేజీ నీరు పొంగి రోడ్లపై పారిలింది ద్విచక్ర వాహనాలు ఈ వర్షపు నీటిలో వెళ్ళడానికి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు అయితే ఈ సమస్య ఇప్పటిది కాదు ఎంతోకాలంగా నిడదవోలు పురపాలక సంఘం డ్రైనేజీ వ్యవస్థ పై పూర్తిగా దృష్టి సారించకపోవటమే దీనికి కారణమని కొందరు ఆరోపిస్తున్నారు. నూతనంగా శాసనసభ్యునిగా ఎన్నికై మంత్రిగా రూపాంతరం చెందిన మంత్రికి అనేక వినతులు వస్తున్నాయి. రాత్రి కురిసిన వర్షం నిడదవోలు పట్టణంలో నీటిమయంగా మార్చింది రాబోయే రోజుల్లో ఏదైనా పెద్ద విపత్తు వస్తే ఏ విధంగా ఎదుర్కొంటారో పురపాలక సంఘ అధికారులు సమాధానం చెప్పి పరిస్థితిలో లేరు. నిడదవోలు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇప్పటివరకు శాశ్వతంగా నియమించుకోలేదు ఆ ఫోన్ నెంబర్ కూడా నేటికి పనిచేయట్లేదు, వేరే శాఖలో ఉన్న వారిని ఇన్చార్జిగా నియమించి ఈ పారిశుద్ధ్య పనులను ఎదురకు తీసుకెళ్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో శానిటేషన్ పట్టణంలో అది పరిపూర్ణంగా జరుగుతుందా లేదా విఫలమవుతుందని



ప్రశ్నలు వస్తున్నాయి. దీనికి తగ్గట్టు కొద్దిపాటి గాలి వేస్తే చాలు విద్యుత్ శాఖ వారు కరెంట్ కట్ చేస్తారు దళిత వాడల్లో ముందే కరెంట్ కట్ చేస్తారు .వర్షం కురిసిన ఉరుము వస్తే చాలు కరెంటు పోయి పరిస్థితి వచ్చిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం దృష్టి సారించకపోతే నిందలపాలు అవటం ఖాయమని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి దుర్గేష్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నిడదవోలు పట్టణంలో ఉన్న ఈ డ్రైనేజీ వ్యవస్థ పురపాలక సంఘ సమస్య క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కారం అందజేస్తే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# విద్యను వ్యాపారంగా మార్చొద్దు !

## ఢిల్లీలా తెలంగాణలోనూ ఫీజు నియంత్రణ చట్టం తేవండి..! - చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ మే 30:

తల్లిదండ్రుల ఆర్తనాదానికి చట్టమే తోడు కావాలి : చుంచు కుమార్ హెచ్చరిక

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పెంపుతో సామాన్య తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉండగా, ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన "Delhi School Education (Transparency in Fixation and Regulation of Fees) Draft Bill, 2025" ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు కేంద్రబిందువైంది. ఈ చట్టం ద్వారా కార్పొరేట్ విద్యాసంస్థల పై గట్టి నిబంధనలు విధిస్తూ తల్లిదండ్రులకు న్యాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకున్నారు.



ఢిల్లీ చట్టంలో ముఖ్యాంశాలు:

ప్రభుత్వం అనుమతి లేకుండా ఫీజు పెంచితే ప్రతి విద్యార్థిపై రూ.50,000 వరకు జరిమానా.

మళ్ళీ మళ్ళీ ఉల్లంఘిస్తే ఆస్తుల జప్తు వరకు కఠిన చర్యలు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉన్న ఫీజు కమిటీలు ఏర్పాటు.

పారదర్శకతకు పునాదిగా ఫీజుల నిర్ణయ విధానం.

ఈ చర్యలు ప్రజానుకూలంగా, విద్యా రంగంలో న్యాయాన్ని స్థాపించేలా ఉన్నాయి. అయితే, తెలంగాణలో ఇప్పటికీ విద్యాశాఖ మంత్రే లేకపోవడం బాధాకరం. ఫీజుల పెంపు రికార్డులు బద్దలు కొడుతుంటే, ప్రభుత్వం మాత్రం మూగబోయింది.

"తెలంగాణలోనూ ఢిల్లీ తరహాలో చట్టం అవసరం": చుంచు కుమార్

ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు.

"విద్యను వ్యాపారంగా మలచే కార్పొరేట్ పాఠశాలల దందాకు చెక్ పెట్టాలంటే, ఢిల్లీ మాదిరిగానే తెలంగాణలో ప్రత్యేక చట్టం తేవాలి. లేకపోతే ఇది విద్యా మాఫియాలకు లైసెన్సు ఇచ్చినట్లే అవుతుంది." అని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు.

విద్యపై కుట్ర? విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నం?

తెలంగాణలో పలు కార్పొరేట్ పాఠశాలలు తల్లిదండ్రుల గుండె చప్పుడు వినకుండా ఫీజులు పెంచుతూ దోపిడీ కొనసాగిస్తున్నాయని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే కుట్రగా ఈ పరిస్థితిని అభివర్ణిస్తున్నారు.

విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి!

"విద్యాశాఖ మంత్రిని ఇప్పటికైనా నియమించాలి. ఫీజుల నియంత్రణపై స్పష్టమైన జీవో జారీ చేయాలి. లేకపోతే తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి ప్రజాధర్మ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుంది" అని చుంచు కుమార్ స్పష్టం చేశారు.

తల్లిదండ్రులకు పిలుపు:

"ఢిల్లీలా తెలంగాణలో ఎందుకు కాదు?"

"విద్యను లాభాల వేదికగా మార్చడం ఎవరికి అనుకూలం?"

"విద్యపై సామాన్యుల హక్కు కోసం అందరం కలిసిరావాలి."

ఈ పోరాటం విద్యార్థుల భవితవ్యాన్ని కాపాడే పోరాటం !

ప్రతి తల్లిదండ్రి, విద్యార్థి, మేధావి, నాయకుడు ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.

విద్యలో సమానత్వం కోసం, బాధ్యత కోసం, పారదర్శకత కోసం,

ఢిల్లీ తరహా చట్టాన్ని - తెలంగాణలోనూ సాధించాల్సిందే!

మీ మాట - మీ హక్కు - మీ భవిష్యత్.

విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా గౌరవించేవిధంగా చర్యలు చేపట్టాలి.

# అప్పాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ విజయవంతం,

నివాస్ న్యూస్ ప్రతినిధి

సింగరాయకొండ మండల ఎమ్మార్వో. టి రవి. సింగరాయకొండ ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో , ఉన్నటువంటి అప్పాపురం గిరిజన కాలనీలో శుక్రవారం నాడు, స్థానిక తహసిల్దార్ టి రవి ఆధ్వర్యంలో, ప్రభుత్వ మండల వైద్యాధికారి చైతన్య మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వానా బేగం విఆర్ఓ వెంకటాద్రి గ్రామ నోడల్ ఆఫీసర్ , ఎన్ హజరత్ గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు శీలం సుబ్రహ్మణ్యం, అప్పాపురం గ్రామంలో ప్రత్యేకంగా శుక్రవారం నాడు పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా, గ్రామ సభ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా స్థానిక తహసిల్దార్ టి రవి ఆధ్వర్యంలో విజయవంతముగా నిర్వహించినారు, ప్రధానంగా గిరిజన తెగకు చెందిన స్త్రీ పురుషులు పిల్లలు వృద్ధులు అందరిని గ్రామసభకు పిలిపించి వారి, సమస్యలు అడిగి అధికారులు తెలుసుకున్నారు, కనీసం గిరిజన కాలనీలో నివసించడానికి నివాస గృహాలు గిరిజన పుత్రులకు లేకపోవడంతో వారి గుడిసెలు చూసి ఆశ్చర్య పోయినారు అధికారులు, మీ సమస్యలు మాకు పూర్తిస్థాయిలో వివరించి చెప్పినట్టు అయితే ఆయా సమస్యల పట్ల మాపై అధికారులకు తెలియజేసి వాటిని అంచెలంచెలుగా పరిష్కరించేందుకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని సింగరాయకొండ మండల తహసిల్దార్, టి రవి, అప్పాపురం గిరిజన కాలనీవాసులకు తెలియజేశారు, ఈ కాలనీలో నివసిస్తున్న , గిరిజనులకు ఇప్పటికీ సింగరాయకొండ ప్రభుత్వ వైద్య అధికారులు వద్ద నుంచి వీరి ఆరోగ్య స్థితిగతులు విషయంపై మండల హెడ్ క్వార్టర్ లో ఉండే , అధికారులు ఎవరో కూడా మాకు తెలియదని పలువురు గిరిజన పుత్రులు వారి




ఆవేదన గ్రామసభలో వారి గోడు ఆరోపించారు ఏదైనా గ్రామసభ, అధికారులు ఏర్పాటు చేస్తే ఎప్పుడో ఒకసారి ఈ గ్రామంలో ప్రధానంగా అప్పాపురం గ్రామంలో ఏర్పాటు చేసి నామమాత్రముగా చేతులు దులుపుకోవడం అధికారులకి , వెన్నతో పెట్టిన విద్య అని పలువురు గిరిజన పుత్రులు ఆరోపిస్తున్నారు, కనీసం మాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలు నివాస గృహాలు తదితర విషయాల పట్ల ఇప్పటికైనా సింగరాయకొండ తాసిల్దార్ ప్రత్యేకంగా చర్యలు తీసుకొని మా హీన దీన పరిస్థితిని ఒక్కసారి క్షుణ్ణంగా పరిశీలించి మేము కూడా సమాజంలో ఉన్న, మనుషులతో కూడా సమానమే అని, విషయాన్ని మమ్మల్ని కూడా గుర్తించి, మాకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకాలు మాకు తెలియపరిచి మాకు అవకాశం కల్పించి, మా గిరిజన పుత్రుల ఎదుగుదలకు శ్రీకారం చుట్టే విధంగా సహకరిస్తారని గిరిజన పుత్రులు అప్పాపురం గ్రామంలో గ్రామసభలో అధికారులకు వీరి సమస్యలు వివరించి తెలిపినారు, ఏది ఏమైనప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి అప్పాపురం గిరిజన పుత్రులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పరిష్కరిస్తారని కోరుకుంటున్నారు

# విద్యార్థులకు స్కౌట్స్ సర్టిఫికెట్స్ అందజేత

మధురవాడ నివాస్ న్యూస్ ప్రతినిధి సమాజంలో విలువల పరిరక్షణకు బాల సారధులే స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టేటి రవి అన్నారు. గురువారం స్కౌట్స్ అండ్ గైడ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు తృతీయ సోపాన్, రాజ్య పురస్కార్ సర్టిఫికెట్లను పాఠశాలలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ శిక్షణ పొంది రాజ్య పురస్కార్ సాధించిన విద్యార్థులు వివిధ ఉన్నతస్థాయి విద్యాభ్యాసంలో, ఉద్యోగ సాధనలో ప్రాధాన్యత పొందుతారన్నారు. స్కౌట్స్ జిల్లా కార్యదర్శి డి.వేణుగోపాల్ మాట్లాడుతూ రాజ్య పురస్కార్ అనంతరం ఒక సంవత్సరం శిక్షణ పొంది రాష్ట్రపతి జారీచేసే సర్టిఫికెట్ పొందవచ్చని,




తద్వారా అనేక సంస్థల్లో ఉద్యోగాలు పొందవచ్చన్నారు.


# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!

నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను



గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

నివాస్ సినిమా న్యూస్

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.